మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 27-08-2025 | సంపుటి : 14 | సంచిక :82 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 27-08-2025 | Volume :14 | Issue:82 | Pages:8 | Cost : 3 |


**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066





## బండి సంజయ్ వ్యాఖ్యలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ ఫైర్..



హైదరాబాద్: కరీంనగర్‌కి వచ్చి కార్పొరేటర్ లాగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఓటు చోరీ గురించి టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడితే దానికి సంబంధం లేకుండా బండి సంజయ్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు చోరీ మీద క్లియర్‌గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. బెంగళూరులో దొంగ ఓట్ల గురించి కూడా చెప్పామని పేర్కొన్నారు. దీనిపైన పార్లమెంట్లో చర్చ చేయాలని పట్టు పట్టామని చెప్పుకొచ్చారు. నిజంగా ఓటు చోరీ జరగకపోతే చర్చ జరపాలి కదా.. ఎందుకు జరపలేదని ఆయన ప్రశ్నించారు. మీరు కూడా హౌస్‌లోనే ఉన్నారు కదా అంటూ బండి సంజయ్‌ని నిలదీశారు. ఒకవైపు చర్చ కోసం తాము పట్టుబడుతుంటే.. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ ద్వారా బిహార్లో 65 లక్షల ఓట్లు తొలగించారని చామల ఆగ్రహం వ్యక్తం చేశారు.బిహార్ రాష్ట్రంలో ఎలాంటి ప్రజా లెక్కలు నిర్వహించకుండా.. మైనారిటీ, క్రిస్టియన్ల ఓట్లని తొలగించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బీజేపీకి ఆ ఓట్లు పడవనే వాటిని తీసేశారని ధ్వజమెత్తారు. చర్చ చేస్తే దొంగలేవరో బయటపడుతుందని.. కనీసం చర్చ కూడా చేయకుండా ఇలాంటి మాటలు మాట్లాడుతారని మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్ ప్రెస్‌మీట్ పెట్టి కేవలం రాజకీయం మాట్లాడిందని ఆరోపించారు. జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఈసీ సమాధానం ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఓటు చోరీ గురించి చర్చ పెట్టకుండా కరీంనగర్ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం కాంగ్రెస్‌ని ఓడించాలని ఉద్దేశంతోనే న్యూట్రల్ బాడీని కేంద్రం ఆపరేట్ చేస్తోందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలగించిన 65 లక్షల ఓటర్ల లిస్టుని వెబ్సైట్లో పెట్టాలని చామల డిమాండ్ చేశారు.

## అమిత్‌షాపై రాహుల్ విసుర్లు



మధుబని: ఓట్ల చోరీ ఆరోపణలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొనసాగిస్తున్నారు. ఓట్ల చోరీకి పాల్పడితే ఎన్నేళ్లయినా అధికారంలో ఉండొచ్చని తాజాగా ఆయన బీజేపీ కేంద్ర మంత్రి అమిత్‌షా పై విమర్శలు కురిపించారు. దశాబ్దాల పాటు అధికారంలో ఉంటామని బీజేపీ ప్రకటించుకోవడానికి ఓట్ల చోరీతో సంబంధం ఉందని తాజాగా ఆరోపించారు. తమ పార్టీ 40-50 ఏళ్ల పాటు అధికారంలో ఉంటుందని అమిత్‌షా చేసిన వ్యాఖ్యల వెనుక అసలు నిజం బయటపడిందన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా బిహార్‌లోని మధుబనిలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం 40-50 ఏళ్లు అధికారంలో ఉంటుందని అమిత్‌షా చాలాసార్లు చెప్పారు. ఇన్నేళ్లు అధికారంలో ఉంటామనే విషయం ఆయనకు ఎలా తెలుసునని ఆలోచించే వాడిని. దీని వెనుక అసలు నిజం ఏమిటో ఈరోజు దేశ ప్రజలకు తెలిసింది. వాళ్లు (బీజేపీ) ఓట్ల చోరీ చేస్తున్నారు. ఇది గుజరాత్‌లో మొదలైంది. ఆ తర్వాత అది 2014లో జాతీయ స్థాయికి తెచ్చారు. ఆ తర్వాత ఇతర రాష్ట్రాల వరకూ వచ్చింది' అని రాహుల్ విమర్శించారు.సాక్ష్యాలు ఉన్నప్పుడు మాత్రమే తాను స్టేట్‌మెంట్లు ఇస్తానని రాహుల్ అన్నారు. తాను అబద్ధాలు చెప్పనని, వాస్తవాలు తన ముందు ఉన్నప్పుడే ఆ విషయాల గురించి మాట్లాడతానని చెప్పారు. బిహార్ యువకులు పెద్దఎత్తున తమ సత్తా చాటుకున్నప్పుడే బీజేపీ నాయకత్వం, ఎన్నికల కమిషన్ ఓట్ల చోరీకి ముందు ఒకటి రెండుసార్లు ఆలోచిస్తాయని అన్నారు. దశల వారీగా పౌరుల హక్కులకు కేంద్ర ప్రభుత్వం గండికొడుతోందని.. మొదట ఓటు, ఆ తర్వాత రేషన్ కార్డు, ఆ తర్వాత భూములు... ఇలా పౌరుల హక్కులను ఊడలాక్కుంటోందని, అయితే విపక్షాలు దీనిని ఎంతమాత్రం కొనసాగనీయమని రాహుల్ అన్నారు.

పియాంక నోట కూడా అదే మాట..

ఓటర్ అధికార్ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ (%ఙాతీఱఎఝఅఝ +ఝఅనష్ట్రఱ%) సైతం ఓట్ల చోరీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్

## వైద్య సేవలు అందించడంలో రేవంత్ ప్రభుత్వం ఫెయిల్



హైదరాబాద్, ఆగస్టు26 తెలంగాణలో వ్యవసాయం పూర్తిగా కుప్పకూలిపోయిందనే విషాదాన్ని మరోసారి ఒక రైతు దుర్మరణం రుజువు చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. అప్పుల భాదతో మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఈర్లపల్లిలో రవి నాయక్ అనే

2లో

## వినాయక చవితి వేళ తీపికబురు



తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. వినాయక చవితి పండుగ వేళ ప్రభుత్వ ఉపాధ్యాయులకు భారీ గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా గతంలో చేపట్టిన టీచర్ల ప్రమోషన్ ప్రక్రియ పూర్తి అయినట్లు ప్రకటించింది. మొత్తం 4454 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు.. వారి అర్హతలకు తగ్గట్లుగా పదోన్నతులు కల్పించనున్నట్లు వెల్లడించింది. ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పించినట్లు తెలిపింది. వీరిలో స్కూల్ అసిస్టెంట్లు (ఎస్ఏ), ఎస్జీటీలు (సెకండరీ గ్రేడ్ టీచర్లు).. హెడ్ మాస్టర్లుగా ప్రమోట్ అయినట్లు ప్రకటించింది. ఇక కొందరు ఎస్జీటీలు కూడా.. స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందినట్లు వెల్లడించింది.

ఈ 4454 మందిలో 880

2లో

## అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు



2లో

# అమిత్‌షాపై రాహుల్ విసుర్లు

మీ జీవనోపాధికి అవసరమైన గేదెలు కూడా చోరీ చేస్తుందని లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ఆరోపించారని, కానీ ఇప్పుడు మోదీనే మీ ఓటును చోరీ చేస్తున్నారని ప్రియాంక అన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటింగ్ పునాదని, అది ప్రజలకు విలువైన హక్కు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఉద్యోగాలు, పీఎస్‌యూలను ప్రజల నుంచి దోచుకుందని, ఓట్లు కూడా ఎత్తుకుపోయేందుకు ప్రజలు వెసులుబాటు కలిగిస్తే ఇక ప్రజల ఉనికే ప్రశ్నార్థకమవుతుందని, ప్రజల హక్కులతో పాటు పౌరసత్వాన్ని కూడా వాళ్లు ఎత్తుకెళ్లిపోతారని విమర్శించారు.

# వైద్య సేవలు అందించడంలో రేవంత్ ప్రభుత్వం ఫెయిల్

రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్(%శ%) వేదికగా హరీష్‌రావు ట్వీట్ చేశారు. వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ ఆస్పత్రులు చూపిన నిర్లక్ష్య వైఖరి రైతు మరణానికి కారణమైందని ఆరోపించారు. రైతుల ఆవేదనను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం%ొ% ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో కూడా విఫలమైందని ధ్వజమెత్తారు. ఇది కేవలం ఆస్పత్రుల నిర్లక్ష్యం కాదని, రేవంత్ ప్రభుత్వం చేసిన హత్య అని ఆరోపించారు. రైతులను నిరాశలోకి నెట్టి, ఇటు జీవితంలోనూ అటు మరణంలోనూ వారికి గౌరవం లేకుండా చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని మాజీమంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

మహబూబ్‌నగర్, ఆగస్టు26 జిల్లాలోని ఈర్లపల్లి తండాకు చెందిన రవినాయక్ మృతికి సకాలంలో చికిత్స అందకపోవడమే కారణమని పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విచారణకు ఆదేశించారు. ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, విచారణ జరిపించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. నిజమేంటో తేల్చి, ఎవరిదైనా నిర్లక్ష్యం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు మెడికల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్లు, డాక్టర్ రాజారావు, డాక్టర్ నాగేందర్‌లతో కమిటీ ఏర్పాటు చేస్తూ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వ్యవహరించినట్లు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరించారు.

# వినాయక చవితి వేళ తీపికబురు

మంది స్కూల్ అసిస్టెంట్స్.. హెడ్ మాస్టర్లు అయ్యారు. ఇక 811 మంది ఎస్జీటీలు కూడా హెడ్ మాస్టర్లుగా ప్రమోషన్ దక్కించుకున్నారు. మరోవైపు.. 2763 మంది ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి లభించింది. తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత.. విద్యాశాఖను ఏ మంత్రికీ కేటాయించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్దే ఉంచుకున్నారు.అయితే కీలకమైన విద్యాశాఖ సీఎం వద్ద ఉండటంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఆ విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే తన టార్గెట్ అని ఇప్పటికే ముఖ్యమంత్రి పలుమార్లు స్పష్టం చేశారు. వేరే మంత్రులకు విద్యాశాఖను అప్పగిస్తే.. వారి సరిగా పట్టించుకుంటారో లేదో అనే సందేహంతో తన వద్దే ఉంచుకున్నట్లు పలు వేదికలపై తేల్చి చెప్పారు.ఇక రాష్ట్రంలోని కొన్ని స్కూళ్లలో పూర్తి స్థాయి హెడ్ మాస్టర్ లేకపోవడంతో.. ఆ పాఠశాలల్లో ఉండే టీచర్లే ఇంఛార్జిలుగా వ్యవహరించారు. ఇలా చేయడం వల్ల ఆ స్కూళ్లలో పలు సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లోనే ఉన్నట్లు తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇప్పుడు హెడ్ మాస్టర్ ఖాళీలను ప్రమోషన్ల ద్వారా రేవంత్ సర్కార్ భర్తీ చేయడంతో.. సమస్యలు తీరుతాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ మోడల్ స్కూళ్లలో స్పాట్ అడ్మిషన్లు

మరోవైపు.. రాష్ట్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూళ్లలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ వెల్లడించారు. 2025-26 అకడమిక్ ఇయర్‌కు గానూ.. మోడల్ స్కూళ్లలో 6 నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్ల కోసం ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించగా.. దాదాపు 48,630 సీట్లు మిగిలిపోయాయి. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో అత్యధికంగా 13,256 సీట్లు మిగిలిపోగా.. ఫస్ట్ ఇయర్‌లో 12,668 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఆరో తరగతిలో 7,543 సీట్లు.. ఏడో తరగతిలో 5,192 సీట్లు, 8వ తరగతిలో 3,936 సీట్లు, 9వ తరగతిలో 2,884 సీట్లు, 10వ తరగతిలో 3,151 సీట్లను స్పాట్ అడ్మిషన్ల కింద భర్తీ చేయనున్నట్లు తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల కోసం నేరుగా పాఠశాల ప్రిన్సిపల్‌ను కలవాలని సూచించారు.

# పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలు పంచిన సగ్గు వేణు మాధవ్




**ఘట్కేసర్ ఆగష్టు 26 (నమస్తే హైదరాబాద్) :**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఎఫ్సీ నగర్ మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం ముందు హెచ్ఎండిఏ మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ వారి సహకారంతో మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన సగ్గు వేణుమాధవ్ ( హెచ్ఆర్సీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్), సగ్గు సాయికుమార్ ( హెచ్ఆర్సి మేడ్చల్ డిస్ట్రిక్ట్ చైర్మన్). ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరిగిందని సుమారు 250 మట్టి వినాయకులను ఎన్ఎఫ్సీ నగర్లో పంపిణీ చేశామని తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో వినాయకుని కొలిచే వారి కోరికలన్ని నెరవేరాలని ఆ విఘ్నేశ్వరుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గోవర్ధన్ గిరిరాజ్, శివ దీపక్, రవి, భరత్, హరీష్, శ్రవణ్, సాయి వివేక, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి కై పని చేస్తుంది - వినోద్ కుమార్

**పోచారం ఆగస్టు 26 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరి గూడలోనీ వార్డ్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన రేషన్ లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశవ పావుల వినోద్ కుమార్ విచ్చేశారు.

వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకై పనిచేస్తుందని, ఎన్నికలలో ఇచ్చిన 6 హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం, రేషన్ కార్డు హామీలను అమలు చేసిందని తెలిపారు. రేషన్ కార్డుకు అర్హులైన వారందరూ రేషన్ కార్డును అప్లికేషన్ పెట్టుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియని తెలిపారు.

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చౌదరిగూడ మాజీ అధ్యక్షుడు



బండ్లగూడ అనిల్ గౌడ్,
నాయకులు భోజిరెడ్డి, నర్సింగ్ రావు, సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ విటల్ పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 26)** నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌ఫామ్ తోటలను సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలో గుంటకండ్ల సురేష్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న దీర్ఘ కాలం పంట అయినా ఆయిల్‌పామ్ తోటలను సాగుచేస్తే రైతులు నెల, నెల ఆదాయం పొందవచ్చన్నారు. ఆయిల్‌పామ్ తోట నాటిన 4ఏళ్ల నుంచి పంట దిగుబడి ప్రారంభమవుతుందని, ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకు, అంతర్ పంటలకు రాయితీలు ఇస్తుందని తెలిపారు. ఎరువులు, అంతర పంటలకు ఎకరానికి రూ.4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకంగా డబ్బులు ఇవ్వబడుతుందని తెలిపారు. ఆయిల్‌ఫాం ఒక ఎకరానికి 10టన్నుల దిగుబడి వస్తుందని, మొదటి నాలుగు ఏళ్ల వరకు అంతర్ పంటలుగా ప్రస్తుతం మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేసుకోవచ్చని అన్నారు. ఆయిల్‌పామ్ తోటలు సాగు చేయాలనుకున్న రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారి వి. ప్రమిత, పతంజలి ఆయిల్‌పామ్ మేనేజర్ జె.హరీష్, ఉద్యాన విస్తరణ అధికారులు రంగు ముత్యంరాజు, ప్రభాకర్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, క్షేత్ర సహాయకులు సందీప్, రైతులు గుండాగాని అంబయ్య గౌడ్, పాశం యాదవరెడ్డి, పెసర సోమిరెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి

**ప్రతి పాఠశాలలో గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**స్టూడెంట్ డైరీ నిర్వహించాలి**

**కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలి**




**జనగాం (నమస్తే హైదరాబాద్) :** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ హాల్లో మంగళవారం విద్యా వ్యవస్థ పటిష్టతకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో ఉపాధ్యాయులందరూ భాగస్వాములు అయ్యేవిధంగా తీసుకుంటున్న చర్యలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రతి విద్యార్థి ని అన్ని రంగాల్లో రాణించే విధంగా పోటీ ప్రపంచంలో నైపుణ్యం లో మెరుగు పరుస్తూ పరుగు పెట్టించాలన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరుడిగా వ్యక్తిత్వం రూపొందించుకుంటు, వినయ విధేయలతో సేవా గుణం అలవర్చుకుంటు విద్యతో పాటు క్రీడలు లో పాల్గొనేలా చేయాలన్నారు.

ప్రతి విద్యార్థి విజేత గా నిలవాలన్నారు.

దిక్సూచి క్రింద 8 అంశాలని ప్రణాళికా బద్దంగా చేపట్టి విద్యార్థి వికాసానికి దోహదపడాలన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరులుగా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి విద్యార్థికి

ఏది మంచో ఏది చెడో తెలియాలని, ఎదుటివారితో అవగాహనతో మాట్లాడేలా కృషి




చేయాలన్నారు.

సమాజంలో మహిళలు, వృద్దులు, పేద ప్రజలతో ఎలా మెలగాలో నేర్పించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని, బాధ్యతలు అప్పగిస్తూ ఏపనైనా అవలీలగా చేసేలా ఉత్తమ విద్యార్థులుగా మలచాలన్నారు.

ప్రతి విద్యార్థి చైతన్య దీప్తి కావాలన్నారు. ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగే విధంగా ఆత్మ ధైర్యం నింపాలన్నారు.

క్రీడలపై ఆసక్తి కల్పించాలని, మహనీయుల గాథలు వివరిస్తూ, నిరంతర కార్యకలాపాల కు కార్యాచరణ రూపొందించుకోవలన్నారు.

లీడర్ షిప్ ఇవ్వాలని, నాయకత్వం చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు.

డాక్టర్, లాయర్, కలెక్టర్, పోలీస్, శాస్త్ర వేత్తలు, ఇంజనీరు లుగా అవ్వాలంటే ఏమి చదవాలో, ఎలా ఉండాలో ఆయా వృత్తులలో రాణించిన వారి గాథలను తెలియజేస్తూ, విద్యార్థులు ఆయా రూపంలో ఫోటో కు తీయించి ఎదురుగా ఏర్పాటు చేస్తే నిరంతరం గుర్తుకు వచ్చి పట్టుదల పెరుగుతుందన్నారు.

ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్ వంటివి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకునే విధంగా చైతన్య పరచాలన్నారు.

అంతకు ముందు జిల్లాను ఎన్ ఏ ఎస్ లో దేశంలోనే తెలంగాణలో ప్రప్రథమంగా నిలపడంలో కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. ఈ సమావేశంలో,విద్యా శాఖ అధికారులు చంద్ర భాను, రవికుమార్, సత్యమూర్తి, శ్రీనివాస్, గౌసియా బేగం, రామరాజు, నాగరాజు ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ ర్యాగింగ్ మరియు డ్రగ్స్ పై అవగాహన సదస్సు





**కాజీపేట్ ,ఆగష్టు 26 (నమస్తే హైదరాబాద్):** హనుమకొండ జిల్లా కాజీపేట్ మండల కేంద్రంలోని సోమిడి గ్రామంలో తాళ్ల పద్మావతి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ మరియు డ్రగ్స్ పై అవగాహన సదస్సు ప్రోగ్రాం మడికొండ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏ సీ పి ప్రశాంత్ రెడ్డి ఇన్స్పెక్టర్ పి. కిషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ రామ్మోహన్ పాల్గొన్నారు పిల్లలకు యాంటీ ర్యాగింగ్ మరియు డ్రగ్స్ కి సంబంధించిన విషయాలను పిల్లలకు విశ్లేషించారు మరియు వాటిపై అవగాహన సదస్సు నిర్వహిస్తూ జాగ్రత్తగా ఉండాలని వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు 400కు పైగా పాల్గొన్నారు ఇందులో ప్రిన్సిపల్ ఆర్ .వేలు, వైస్ ప్రిన్సిపల్ ఎస్ విజయలక్ష్మి, బి. మహేందర్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు ఇంత పెద్ద అవగాహన సదస్సును జరిపినందుకు కళాశాల చైర్మన్ తాళ్ల మల్లేశం డైరెక్టర్ వంశీ చైతన్య ఎంతో గర్వపడ్డారు

# విద్యార్థులకు అంశాలను సులభంగా అర్థమయ్యేలా చేయడానికి టీఎల్ఎం ఎంతో దోహదపడుతుంది



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగస్టు 26)** విద్యార్థులకు అంశాలను సులభంగా అర్థమయ్యేలా చేయడానికి బోధనోపకరణాలు (టీఎల్ఎం) ఎంతో దోహదపడుతాయని స్థానిక తహసీల్దార్ హరికిషోర్ శర్మ అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాథమిక పాఠశాలల మండల స్థాయి టీఎల్ఎం మేళను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయునికి బోధన సులభతరం చేస్తూ విద్యార్థులలో అభ్యాసన సామార్థ్యాలు పెంపొందించేందుకు బోధనోపకరణాలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. బోధనోపకరణ సామాగ్రిని ఉపయోగించి చేసే బోధన గుణాత్మకంగా ఉంటుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలలో టీఎల్ఎంను ఉపయోగించి బోధన చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, గణిత ప్రక్రియలు వచ్చేలా ఉపాధ్యాయులు కషి చేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రదర్శించిన టీఎల్ఎం సామాగ్రిని ఆసక్తిగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.మారయ్య, మండల విద్యాధికారి వాసం ప్రభాకర్, కాంప్లెక్స్ హెచ్ఎంలు జ్ఞానేశ్వరచారి, వెంకటేశ్వర్‌రెడ్డి, న్యాయనిర్ణేతలుగా ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి, బుర్హానొద్దీన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చంద్రబాబు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎండీ శిరీన్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పసునూరు వాసికి ఆంధ్రాలో డాక్టరేట్



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగస్టు 26)** నాగారం మండలం పసునూరు గ్రామానికి చెందిన మందడి వెంకటేష్‌రెడ్డి అర్థశ్రాస్త విభాగంలో గుంటూరు జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులపై ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి పథకం యొక్క ప్రభావం అనే అంశంపై ఆచార్య మధుబాబు పర్యవేక్షణలో పరిశోధనలు చేసి పీహెచ్‌డీ థీసిస్ సమర్పించినందుకు గాను మంగళవారం ప్రముఖ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశోధన ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2021లో అర్థశాస్త్రంలో రాష్ట్రస్థాయి 7వ ర్యాంకు సాధించి, స్థానికేతరుల కోటా (ఓపెన్ మెరిట్)లో ప్రవేశం పొందినట్లు తెలిపారు. అనంతరం నాగార్జున యూనివర్సిటిలో చిన్న, సన్నకారు రైతులపై పీఎం కిసాన్ సమాన్ నిధి పథకం యొక్క ప్రభావం అనే అంశంపై పరిశోధనలు చేసి గ్రంధాన్ని సమర్పించి, ఈనెల13న జరిగిన వైవా ఓస్ పరీక్ష పూర్తి చేసినందుకు గాను పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ పి.సుధాకర్ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలిపారు. మందడి వెంకటేష్‌రెడ్డికి డాక్టరేట్ రావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కడిమి మధుబాబు, యూనివర్సిటి వైస్ చాన్సలర్ ఆచార్య కంచర్ల గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతులకు పాస్ బుక్ అందజేయాలని వినతి.

**దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల ఆగస్టు పదిహేను వరకు భూ భారతి లో దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి సాగులో ఉన్న భూములన్నిటికి ఫీల్డ్ సర్వే నిర్వహించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి పయ్యావుల బిక్షపతి డిమాండ్ చేశారు.మంగళవారం మండల రైతు సంఘం అధ్యక్షుడు బుక్య శ్రీను ఆధ్వర్యంలో తహశీల్దార్ అండాలుకు వినతిపత్రంను అందజేశారు.ఈ సందర్భంగా పయ్యావుల భిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ

తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపులో జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 25, 26 తేదీల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో భూ భారతి సదస్సులలో సుమారు 21,018 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని కానీ జిల్లాలో కేవలం 653 దరఖాస్తులు మాత్రమే పరిష్కారం చేశారని అన్నారు.దేవరుప్పుల మండలంలో 2321 మంది దరఖాస్తు చేసుకుంటే ఒక్కరి సమస్య కూడా పరిష్కారం చేయలేదని ,మిగిలిన సమస్యలను గాలికి వదిలేశారని కాబట్టి సాగులో ఉన్న భూములన్నిటికి ఫీల్డ్ సర్వే చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని, పూర్తిక భూ భారతి లో ఖాస్తూ ఖాన కాలం చేర్చాలని, ఇది లేకపోవడం వలన రైతులను తీవ్ర నిరాశకు గురిచేస్తోందని, వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఇప్పటికైనా రైతుల సమస్య పరిష్కరించకపోతే, రైతుల ఆగ్రహం ఉధృతమవుతుందని, అదేవిధంగా కలెక్టర్, ప్రజా భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాటోత్ రాములు , జాటోత్ నరసింహ, భువనగిరి నరసయ్య, కమ్మపాటి యాదయ్య, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగస్టు 26)** ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాల్సిన భాద్యత చేపట్టాలని ఎంపీడీవో కె.మారయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వర్థమానుకోట కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో వన మహొాత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటా కనీసం రెండు మొక్కలు నాటి ఆకుపచ్చ తెలంగాణ సాధనలో భాగస్వాములు కావాలన్నారు. మొక్కలే జీవకోటికి ప్రాణాదారమని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. మొక్కల పెంపకం ద్వారానే కరువు, కాటకాలను ప్రారదోలవచ్చన్నారు. అనంరతం వనమహొత్సవంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికిషోర్ శర్మ, మండల విద్యాధికారి వాసం ప్రభాకర్, ఎస్ఐ ఐలయ్య, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎండీ షిరీన్, ఏపీవో రవి, పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా సేవారత్న పురస్కారాల ప్రదానం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : తమతమ రంగాల్లో అంకితభావంతో పనిచేసేవారికి ఎప్పుడూ సముచిత గుర్తింపు లభిస్తుందనీ, అటువంటి వారికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సేవారత్న పురస్కారాల అందించడం ఎంతో ప్రోత్సాహకరమని ముఖ్య అతిథిగా విచ్చేసిన హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం మాదాపూర్ డివిజన్ పరిధిలో గల స్వాతి హైస్కూల్ లో కన్వీనర్ తాడిబోయిన యాదవ్ అధ్యక్షతన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలలు వేసి, క్రొవ్వొత్తులు వెలిగించి అంజలి ఘటించారు. సమాజంలో మానవసేవే మాధవసేవగా భావించి వివిధ రంగాలలో విశేషమైన సేవలందించిన అయిదుగురు సేవా మూర్తులకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, గౌరవ అతిథిగా హాజరైన రాగం మల్లికార్జున యాదవులు సేవారత్న అవార్డులను (దుశ్శాలువ, జ్ఞాపిక, పగిడి, తాంబూలం) ప్రదానం చేశారు. శ్రీమతి ఎన్.సుజాత, ఎన్. శ్రీకాంత్, శ్రీ రాంమోహన్ (సత్యసాయి సేవా దళ్ సభ్యులు), డాక్టర్ రఘు అరికపూడి (సామాజికవేత్త), శ్రీ పాటూరి వెంకటేశ్వర్లు (వ్యక్తిత్వ వికాస నిపుణులు, సామాజిక వేత్త) ఈ పురస్కారాల్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ “ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడిన నాటి నుండీ చేస్తున్న అనేక సేవాకార్యక్రమాల్ని చేస్తుంది. దీనిలో భాగంగా వివిధ రంగాల్లో అంకితభావంతో పనిచేసేవారిని గుర్తించా,నుకోవడం మంచి నిర్ణయం. ఇటువంటి పురస్కారాల వల్ల నిజంగా పని చేసేవారికి ఎంతో ఆత్మతృప్తి లభిస్తుంద’ని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ప్రశంసించారు. పేదల్లో మళ్ళీ అత్యంత పేదవాళ్ళకు, కుష్టు రోగులకు, ఎయిడ్స్ బాధితులకు వ్యాధిగ్రస్తులకు ప్రేమతో సేవ చేశారు మ. సుమారు 45 సంవత్సరాలు పాటు భారతదేశంతో సహా ప్రపంచంలో అనేక దేశాలలో ఉన్న వేలాదిమంది పేదవాళ్లకు, వయోవృద్ధులకు మదర్ థెరీసా తన సేవలను విస్తరించారు. ఆమె అల్బీనియాలో పుట్టి, అనేక దేశాలలో జీవించినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆమెకు గౌరవనీయమైన పౌరసత్వాన్ని ప్రకటించాయి. అంత గొప్ప సేవకురాలు పేరుతో ఈ పురస్కారాలు ఇవ్వడంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కి ఉన్న గొప్ప ఆశయం తెలుస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాగం మల్లికార్జున యాదవ్, స్వాతి హైస్కూల్ కరస్పాండెంట్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విఫణి కుమార్ ఎం.బసవ లింగం, సత్యసాయి సేవాసమితి, సభ్యులు డా.రామన్న, బి.వి.కే.రావు, సుబ్బారావు, మూర్తిగారు, జి.వి.రావు, విష్ణు ప్రసాద్, శివరాం కృష్ణ, పాలం శీను, విద్యార్థులు తదితరులు. పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

## :కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలగకూడదని మట్టితో చేసిన విగ్రహాల వలన నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం జరుగుతుందని ప్రతిఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని అన్నారు.గణనాథుడు మిమ్మల్ని అన్నివేళలా దీవించాలి అని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్ వాసులందరికి ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, బస్వయ్య, సుజాత, చంద్రకళ, రోజా, కళ్యాణి, కుమారి, లక్ష్మి, గౌసియా, కుటుంబరావు, మోహన్ రావు, కుమార్, హనుమంత్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా రైల్వే ఉద్యోగుల గెట్ టుగెదర్ వేడుక





**కాజీపేట్ ఆగస్టు 26 నమస్తే హైదరాబాద్** కాజీపేట మండలం మడికొండ గ్రామంలోని కరిష్మా గార్డెన్ లో మంగళవారం రిటైర్డ్ టికెట్ చెకింగ్ స్టాఫ్ గెట్ టుగెదర్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. రిటైర్డ్ సిటిఐ మారపాక కట్ట స్వామి, గంప సాంబమూర్తి, మధు,రాజారాం ఎన్ కుమారస్వామి సంజీవయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రీ యూనియన్ వేడుకల్లో2005 నుండి 2025 వరకు ఉద్యోగ విరమణ పొందిన 50 మంది రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు. రైల్వే ఉద్యోగుల్లో తాము ఎదుర్కొన్న ఒడిదుడుకులను ఎదుర్కొని గడిపిన ఆనంద సమయాలను నెమరు వేసుకున్నారు. ఉద్యోగ విరమణ అనంతరం జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఒకరికి ఒకరు తమ అభిప్రాయాలను పంచుకోవాలని, ఉద్యోగంలోనే కాదు విరమణ తర్వాత కూడా కలిసికట్టుగా ఉందామని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు సన్మానించుకొని గౌరవించుకున్నారు



# జాతీయ ఉత్తమ అధ్యాపకునిగా దేవానంద్

మండవల్లి/మైలవరం, ఆగస్టు 26 ఏలూరు జిల్లా మండవల్లికి చెందిన డాక్టర్ మెండా దేవానంద్‌కుమార్ ఉత్తమ జాతీయ అధ్యాపకునిగా ఎంపికయ్యారు. గురు పూజోత్సవం రోజు సెప్టెంబరు 5న న్యూఢిల్లీ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోను న్నారు. కృష్ణా జిల్లా మైలవరంలోని లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకు లుగా పనిచేస్తున్న దేవానంద్ విద్యార్థులకు విద్యాబోధనలు అందించడమే కాకుండా వారిని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన తెలుగులో ఎం.ఏ, ఎం.ఫిల్, పీహెచ్‌డీ, ఎంఏ హిస్టరీ, బీఈడీ, ఎంఈడీ చేసి యూజీసీ నీట్, స్లేట్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించి అధ్యాపకునిగా కెరీర్ ప్రారంభించారు. 38 పరిశోధక పత్రాలు, పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులు నిర్వహించి, ఐదు గ్రంథాలు రాశారు. 2021 నుంచి లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న దేవానంద్ విద్యార్థులలో నైపుణ్యాలను పెంచేందుకు కృషి చేశారు.

# దండు కొండయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఏల సుందర్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు దండు రాజు వారి తాత దండు కొండయ్య 65 సంవత్సరాలు గత వారం క్రితం అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం విషయం తెలుసుకున్న మండల బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏల సుందర్ మృతి చెందిన దండు కొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరి యాదవ్, గ్రామ కార్యదర్శి తాటిపల్లి మహేష్, బిల్లా యాదవ రెడ్డి,మరాటి మల్లేష్, ములుగురి సోమ నరసయ్య, గాదరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్,, ఆగస్టు 26 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ ప్రజలకు, నాచారం డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. గణేశ్ మండపాలలో భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# జైపాల్ రెడ్డిని పరామర్శించిన సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బండి రమేష్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి ఇటీవల పరమపదించారు.మంగళవారం ఉదయం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జైపాల్ రెడ్డి నివాసంలో వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.రామచంద్ర రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎస్సై సుధీర్ కుమార్.



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని ప్రజలకు వినాయకుని మండపాల ఏర్పాటుపై దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ పలు సూచనలు చేశారు. వినాయకుని విగ్రహాలు 12 అడుగులకు మించకూడదని నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్త వహించాలని సూచించారు.

# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ 1 కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణం పనులను మంగళవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,ఇంజనీరింగ్ విభాగం జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 1.50 ఒక కోటి యాభై లక్షల రూపాయల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినది అని, ఇంజనీరింగ్ విభాగం జలమండలి అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని , వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. త్వరలో నే వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని , చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరుననిఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం శరత్ రెడ్డి మేనేజర్ సునీత ,ఇంజనీరింగ్ విభాగము అధికారులు ఏఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ , ఎలక్ట్రికల్ ఏఈ రవిచంద్ర నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కె పి హెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కె పి హెచ్ బి డివిజన్ లోని 4వ ఫేస్ లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ పరిస్థితి చూసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించామని ఎంతోమంది నిరుపేదలు ఆనాడు దీనిని పెళ్లిళ్లకు, ఇతర శుభకార్యాలకు,ఉపయోగించుకున్నారని కానీ నేడు కనీస మెయింటినెన్స్ కూడా చేయకుండా వదిలేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు మరియు జంతువులు వ్యర్థాలతో అద్దాలు పగిలిపోయి అస్తవ్యస్తంగా తయారవడంతో ఎందుకు ఈ పరిస్థితి తీసుకొచ్చారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన మెయింటినెన్స్ చేసి నిరుపేదలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు.తిరిగి మరమ్మత్తులు చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్ది నిరుపేదలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దకపోతే తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఈ ఈ రమేష్, డి ఈ శంకర్, రాజేష్, పాతూరి గోపి, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి అధికారులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల ను పూజిద్దాం-పర్యావరణంను పరిరక్షిద్దాం

## పిలుపునిచ్చిన పి ఏ సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.




**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లో జలకన్య హొటల్ వద్ద సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో వినాయకచవితి పర్వదినం ను పురస్కరించుకుని మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,జగన్,సీనియర్ నాయకులు రఘునాథ్ లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని , ఉచితంగా మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అని, మట్టి వినాయకుల పంపిణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడం పట్ల ప్రజలు అవగహన కలిగి ఉండలాని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, కాలనీ వాసులు ప్రతి ఒక్కరు సమాజ హితం కోసం మట్టి వినాయకులను పూజించాలని, పర్యావరణంను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.వినాయక ప్రతిమలను చేసేది మట్టితో అలకరించేది ఆకులతో, పూజించేది పూలతో ,నిమజ్జనం చేసేది నీటితో గణపతి అంటే ఆకృతి కాదు, ప్రకృతి,మన సనాతన సంస్కృతి, అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ,పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుంది కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, మొక్కే శ్రీరామ రక్ష అని, మొక్కలు నాటడం మనందరి సామాజిక బాధ్యత అని, నాటిన మొక్కలను సంరక్షించడం మనందరి బాధ్యత అని చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సాంస్కృతిక సేవా సమితి సభ్యులు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :** దేవరుప్పుల మండలంలోని కోలుకొండ, అప్పిరెడ్డిపల్లి, చిన్నమదూర్ ,బంజారా, నిర్మల,కామారెడ్డి గూడెం, దేవరుప్పుల, దేవుని గుట్ట తండా, దుబ్బ తండా గ్రామాలలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పాలకుర్తి నియోజవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, జిల్లా విజయ డైరీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల ఉప్పలయ్య, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, రెడ్డి రాజుల రమేష్, తోటకూరి పాండు కృష్ణ, బోనగిరి యాకస్వామి, ఓడపల్లి రవి, రామచంద్రనాయక్, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, మండల నాయకులు, గ్రామ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుకా నగర్ డివిజన్ శాఖ కమిటీ కన్వీనర్ గా సంఘీ స్వామి యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక





**ఉప్పల్, ఆగస్టు 26 ( నమస్తే హైదరాబాద్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుకానగర్ డివిజన్ శాఖ కమిటీ కన్వీనర్ గా సంఘీ స్వామి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో-కన్వీనర్లుగా తెలంగాణ సంపత్ , దాసరి యాదగిరి , ముత్యాల కృష్ణా రెడ్డి , మోత్కుపల్లి రాజేష్ లను నియమించినట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పార్లమెంట్ కో-కన్వీనర్ రెవల్లి రాజు ,ఉప్పల్ నియోజకవర్గ ఉత్సవ సమితి కో-కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ ,ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఉత్సవ సమితి కో కన్వీనర్ దేవసాని బాలచందర్ లు పాల్గొని కొత్తగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.వినాయక మండప నిర్వాహకులకు, ప్రభుత్వ అధికారుల మధ్య ఉత్సవసమితి వారధిగా ఉంటూ, ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, శాంతి భద్రతలతో, మత సామరస్యాన్ని కాపాడుకుంటూ ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తుందని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అజయ్ గుప్తా ,మాజీ కన్వీనర్ రామరాజు యాదవ్ ,పాల్వంచ విఠల్ ,జోషి ,ఆలె నరేంద్ర , భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ అంగోతు సునీల్ నాయక్, శామీర్పేట్ చంద్రయ్య , బోడ విద్యాసాగర్ ,తిరుపతి సత్య నారాయణ , ఓర్సు శేఖర్ , పుప్పాల వెంకటేశ్వర్లు ,శ్రీనివాస్ రెడ్డి,పలుగుల యాదగిరి ,రామచందర్ , దర్గ కృష్ణ ,తాటికంటి కిరణ్,జెర్రిపోతుల బాలకిషన్ ఉత్సవ సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ గా రేగళ్ల సతీష్ రెడ్డి ఎన్నిక





**ఉప్పల్, ఆగస్టు 26 ( నమస్తే హైదరాబాద్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సెంట్రల్ కమిటీ సెక్రటరీలు నాయిని బుచ్చి రెడ్డి , ఆలే భాస్కర్ , అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో కాప్రా డివిజన్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ గా రేగళ్ల సతీష్ రెడ్డి ని ఏకగ్రీవంగా అఖిలపక్ష నాయకులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రేగళ్ల సతీష్ రెడ్డి మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఈ పదవి ఇచ్చినటువంటి సీనియర్ ఉత్సవ కమిటీ సభ్యులు, హిందూ బంధువులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

2022,2024,2025 మూడు పర్యావరణలు కాప్రా కన్వీనర్ గా 2023 కాప్రా ఇన్చార్జిగా భగవంతుడు గణనాధుని సేవలు చేయడం నా అదృష్టమని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం :పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్ట్ 26 ( నమస్తే హైదరాబాద్):** నాచారం కాంగ్రెస్ పార్టీ మరియు ఎస్ ఎస్ ఎస్ యువసేన అద్వర్యం లో మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ
పర్యావరణానికి హాని కలుగకూడదని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వలన నీటి కాలుష్యం,వాతావరణ కాలుష్యం జరుగుతుందని ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలని పూజించాలని అన్నారు.మట్టి గణపతి మహా గణపతి అన్నారు.మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదామ ని అన్నారు.ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రసాయనరంగులతో తయారుచేసిన విగ్రహాలను వాడడంతో పర్యావరణం కాలుష్యం అవుతుందని అందుచేత ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వసునూరి ప్రకాష్ రెడ్డి ,నాచారం మహంకాళి దేవస్థానం చైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి ,నెమలికొండ సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెదకూరపాడు హైస్కూల్లో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** ఆగస్టు 26వ తేదీ మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా పెదకూరపాడు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆమెకు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘన నివాళులు మంగళవారం అర్పించారు ప్రార్ధించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న, దీనుల సేవే దైవ సేవ అని తెరిసా ప్రబోధించారని అందుకే ఆమెను విశ్వమాత అంటారని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కెవి. రమణ తెలిపారు కలకత్తాలోని మురికివాడలో నివసించే కుష్టు రోగులను, హెచ్ఐవి బాధితులను, దీనులను, అనాధల కొరకు నిర్మలహృదయ్ స్థాపించి తన యావత్ జీవితాన్నే దీనుల కొరకే అంకితం చేసిన గొప్ప సేవ తత్పరాలుగా తెరిసా నిలిచిపోయారన్నారు అందుకే ఆమెను వెతుక్కుంటూ అనేక అవార్డులు వచ్చాయని హెచ్ఎం తెలిపారు ప్రఖ్యాతిగాంచిన నోబెల్ శాంతి బహుమతి, భారతరత్న, రామన్ మెగాసేసే అవార్డు, ఆర్డర్ ఆఫ్ మెరిట్ తదితర గొప్ప అవార్డులు ఆమె పొందారున్నారు మదర్ తెరిసా జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని హెచ్ఎం పేర్కొన్నారు

# మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

## ౧- నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**నాచారం, ఆగస్టు 26 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ లో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పాల్గొని డివిజన్ వాసులకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మట్టి గణపతి మహా గణపతి అన్నారు.మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదామని అన్నారు.ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రసాయనరంగులతో తయారుచేసిన విగ్రహాలను వాడడంతో పర్యావరణం కాలుష్యం అవుతుందని అందుచేత ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కార్పొరేటర్ కోరారు.ఈ కార్యక్రమంలో బారాస నాయకులు సాయి జెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, రామచందర్, శ్రీను, సాయి దేవ్, యాక స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జైపాల్ రెడ్డి తండ్రికి ఘనంగా నివాళు లర్పించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, ఆగస్టు 26 ( నమస్తే హైదరాబాద్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పి. ఏ. జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్ర రెడ్డి ఇటీవల మృతి చెందారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని తిరుమలాపూర్ గ్రామంలో ఉన్న వారి కుటుంబాన్ని మంగళవారం ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్లి మరియు మేడ్చల్ జిల ప్రధాన కార్యదర్శి కిషోర్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# మట్టి గణపతులను పూజించి పర్యావరణం కాపాడుదాం

## కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



**ఉప్పల్, ఆగస్టు 26 ( నమస్తే హైదరాబాద్):** జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకులను హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మంగళవారం గోఖలేనగర్ లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మట్టి గణపతి మహా గణపతి అన్నారు.మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదామ ని అన్నారు.ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రసాయనరంగులతో తయారుచేసిన విగ్రహాలను వాడడంతో పర్యావరణం కాలుష్యం అవుతుందని అందుచేత ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కార్పొరేటర్ కోరారు.

ఈ కార్యక్రమంలో హబ్సిగూడ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, దారం వెంకట్ రాజ్ గుప్త,పారుపల్లి హనుమంతరావు,జి హరిబాబు,మట్ట అరవింద్,జైని శ్రీధర్ గుప్త , తదితరులు పాల్గొన్నారు

# దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్ లో శ్రీవాణి విద్యార్థులు



**నమస్తే హైదరాబాద్ (సిద్దిపేట)** :సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ %-% హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మంజుల సాగంటి, దార్ల బుక్ అఫ్ రికార్డ్స్ సొసైటీ భాద్యులు దార్ల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో హనుమకొండ తనిష్క్ జ్యువెలరీ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన 25వ చిత్రకళా పోటీలు

ఆగస్టు 24, 2025న జరిగాయి. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన డ్రీమ్ ఇండియా 25వ చిత్రకళా పోటీల్లో 79o79 మంది చిత్రలేఖనం ఆర్టిస్టులు పాల్గొన్నారు.

ఈ పోటీల్లో సిద్దిపేట పట్టణం భారత్ నగర్‌లోని శ్రీవాణి స్కూల్ విద్యార్థులు వై.అద్వైత్ (4వ తరగతి), వై.అమర్నాథ్ (5వ తరగతి) వారు గీసిన చిత్రలేఖనం ఆన్లైన్ లో పంపించగా, అవి దార్ల బుక్ అఫ్ రికార్డ్స్ లో నమోదు అయ్యాయి.

ఈ విజయాన్ని గుర్తించి విద్యార్థులకు సర్టిఫికెట్‌ను శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ సి.హెచ్. సత్యం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

“మా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు గర్వంగా ఉంది. చిన్న వయస్సులోనే చిత్రకళ పట్ల చూపిస్తున్న ఆసక్తి భవిష్యత్తులో వారిని మంచి ఆర్టిస్టులుగా తీర్చిదిద్దుతుంది. ఇలాంటి పోటీలు పిల్లలలో సృజనాత్మకతను పెంపొందిస్తాయి. మా స్కూల్ విద్యార్థులు ఎల్లప్పుడూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తున్నాను” అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, సత్తెనపల్లి డిఎస్పి ఆధ్వర్యంలో వినాయక చవితి మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించిన పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు




ఈ సందర్భంగా సిఐ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ...

వడ్డవల్లి,నాగన్న కుంట,నాగార్జున నగర్ ఏరియాలలో, గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని, ఎక్కడా కూడా చిన్న ప్రమాదానికి ఆస్కారం లేకుండా పండుగను నిర్వహించుకోవాలి

గణేష్ ని విగ్రహాలను 12 అడుగులకు మించి పెట్టరాదు

ఎక్కువమంది మహిళలు పూజా కార్యక్రమాలలో పాల్గొనే విధంగా చూసుకోవాలి

మైనర్లు మండపాలు ఏర్పాటుకు అనుమతి లేదు, వారి తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఏర్పాటు జరుపుకోవాలి

ప్రభుత్వం వారు వినాయక చవితి విగ్రహ మండపాలు ఏర్పాటు చేసుకున్న వారికి ఉచిత విద్యుత్ సరఫరాను కూడా ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది

మండపం నిర్వహణ వేదికల దగ్గర నైపుణ్యం గల ఎలక్ట్రిషన్ సహాయంతో విద్యుత్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు

పాత కక్షలు ఉన్న వారు ఈ సందర్భాన్ని ఆసరా చేసుకుని గొడవలు సృష్టించిన,గొడవలు సృష్టించే ప్రయత్నం చేసిన కఠినంగా వ్యవహరిస్తాం

డీజే ల వారిని బైండోవర్ చేసాం

డీజేలో సౌండ్ 27 డెసిబుల్స్ వరకు ఉంటుంది.డీజే సౌండ్ ఎక్కువగా పెట్టడం వలన, శబ్ద తరంగాలు డైరెక్ట్ గా హృదయాన్ని తాకి, ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి

వినాయక మండపాల వద్ద పూజా కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఉదయం 9 గంటల నుండి రాత్రి పది గంటల వరకు మాత్రమే జరుపుకోవాలి

సినిమా పాటలు డాన్సులు,సినిమా హీరోల ఫ్లెక్సీలు, రాజకీయ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలకు మండపాల వద్ద అనుమతి లేదని పట్టణ ప్రజలకు మరియు గణేష్ మండపం నిర్వాహకులకు సూచించారు

ప్రభుత్వ యంత్రాంగాలైన పోలీస్ వారు, రెవెన్యూ వారు, మున్సిపాలిటీ వారల ముఖ్య ఉద్దేశం...వినాయక చవితి పండుగను భక్తి భావంతో,అందరూ కలిసి సంగటితంగా జరుపుకోవాలని భక్తి భావం ఫరిడవిల్లాలని, పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు ఆకాంక్షించారు

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

ం జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్




ఉప్పల్, ఆగస్టు 26 ( నమస్తే హైదరాబాద్) జ్యోతిరావు పూలే సేవా సంఘం కార్యాలయంలో మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. రామంతపూర్ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్ , కార్యదర్శి అనిల్



సాగర్ మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలుగకూడదని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వలన నీటి కాలుష్యం,వాతావరణ కాలుష్యం జరుగుతుందని ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలని పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మల్లయ్య , సబితా , బి. నరసింహ , మల్లేష్ యాదవ్ , అనురాధ, అలివేలు , శాంతాబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ పి. హెచ్. సి. సూపర్వైజర్ భోగ ప్రకాష్ సేవలు అభినందనీయం : బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్, ఆగస్టు 26 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ వైజర్ గా భోగ ప్రకాష్ సేవలు అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. పదోన్నతి పై ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గా వెళ్తున్న సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పదోన్నతి పై వెళుతున్న భోగ ప్రకాష్, గౌంగిడయ్య లను శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఉప్పల్ పి.హెచ్.సి అంటే భోగ ప్రకాష్ అని ఒక ప్రత్యేక మార్కు వేసుకున్నారని పార్టీలకు అతీతంగా ఏ నాయకులు వచ్చినా సమాన భావంతో చూసే ఏకైక వ్యక్తి అని ఉప్పల్ పిహెచ్సి ని తన విశిష్ట పనితనంతో ఎన్నో అవార్డులు ఉప్పల్ పీహెచ్సీకి వచ్చిన విషయంలో, తన కృషి ఎంతో ఉందని



కొనియాడారు. ఉప్పల్ పి.హెచ్. సి భోగ ప్రకాష్ ను ఎప్పటికీ మరిచిపోదని తాను ఎక్కడ పనిచేస్తున్న అక్కడ సహ ఉద్యోగులు మంచి మిత్రుని పొందుతారని ,వారిని మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారిని ఉప్పల్ కి పిలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ సౌసిల్యారాణి, పీహెచ్సీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ పూర్తి కమిటీ ఎన్నిక

- ఉప్పల్ శాఖ కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం
- వివిధ శాఖ అధికారులతో నిమజ్జన కొలను సందర్శించిన ఉత్సవ సమితి ప్రతినిధులు



**ఉప్పల్, ఆగస్టు 26 ( నమస్తే హైదరాబాద్ ):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది, ఇట్టి సమావేశంలో ఉప్పల్ శాఖ పూర్తి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఉప్పల్ శాఖ కో కన్వీనర్ లు గా వర్కాల రాజేందర్ గౌడ్, చిలుగూరి శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. డివిజన్ ఇంచార్జిగా ఈదులకంటి నవీన్ గౌడ్, జిహెచ్ఎంసి ఇంచార్జ్ రావుల అఖిలేష్ గౌడ్, మీడియా ఇంచార్జి గా దువ్వల రమేష్, వేహికల్ ట్రాన్స్పోర్ట్ శ్రీరామ్ విజయ్ లను ఎన్నుకోవడం జరిగింది.



అనంతరం వినాయక నిమజ్జన కొలను ను ఉత్సవ సమితి సభ్యులు, వివిధ శాఖల అధికారులతో సందర్శించారు. ఉప్పల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. భాస్కర్, అడ్మిన్ ఎస్ఐ మాధవరెడ్డి, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, జిహెచ్ఎంసి ఈ. ఈ. హరిలాల్, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ భక్తుల కోరిక మేరకు జిహెచ్ఎంసి వినాయక నిమజ్జనం కొలను వద్ద స్వాగత వేదిక స్థలాన్ని సందర్శించి పోలీసు అధికారుల సూచన మేరకు జూడియో ఎదురుగా ఫర్నిచర్ షాప్ ముందు పంచర్ షాప్ పక్కన స్థలాన్ని వారు చూపించడం జరిగింది, అందరి ఆమోదయోగ్యం తో స్వాగత వేదిక స్థలాన్ని ఖరారు చేస్కోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి పెద్దలు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ , రావుల బాలకృష్ణ గౌడ్ , బొంగు రమేష్ గౌడ్ , డాక్టర్ శిల్పా రెడ్డి , మార్నెని ఫణిందర్ , రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, సింగారం కార్తీక్, బోరంపేట మురళి కృష్ణ,తీగ విట్టల్ రావ్, నామ శ్రవణ్, దువ్వల రమేష్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల దుర్భాషణలను ఖండించిన న్యాయవాదులు



**నమస్తే హైదరాబాద్ :** బాపట్ల న్యాయవాది తలకాయల విజయ్ కుమార్ ను బాపట్ల పట్టణ పోలీసులు దుర్భాషాలాడటం మరియు అక్రమ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించిన సత్తెనపల్లి న్యాయవాదులు పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సత్తెనపల్లి తాలూకా న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న న్యాయదేవత విగ్రహం వద్ద అందరు చేరి , నాలుగు న్యాయస్థానాల్లో విధులను బహిష్కరించి బాపట్ల లో న్యాయవాది గా ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది తలకాయల విజయ్ కుమార్ ను అక్కడ పట్టణ సి. ఐ రాంబాబు మరియు ఎస్. ఐ విజయ్ కుమార్ లు సదరు న్యాయవాది నీ దుర్భాషాలాడి అనంతరం అక్రమ నిర్బంధం చేయటాన్ని బార్ అసోసియేషన్ మొత్తం ముక్త కంఠంతో ఖండించి, అనంతరం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ మరియు కార్యవర్గం అయిన చిన్నం మణి బాబు,షేక్ జానీ ఖాజావలి,షేక్ నాగులా , మహంకాళి కోటేశ్వరమ్మ మరియు న్యాయవాదులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్,సయ్యద్ అబ్దుల్ రహీమ్,దివ్వెల శ్రీనివాసరావు, జూపల్లి శేషయ్య,జొన్నలగడ్డ విజయ్ కుమార్, రాజవరపు నరసింహారావు, గుజ్జర్లపూడి సురేష్, ఇ.ఏడుకొండలు,బాదరబోయిన వెంకటేశ్వర్లు,ఆకుల నాగార్జున,ఎక్కిరాల మురళీ ,వీరాంజనేయులు, సాయి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్, ఆగస్టు 26 ( నమస్తే హైదరాబాద్ ):** జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉప్పల్ లో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఉప్పల్ లోని వెంకటేశ్వర టెంపుల్ కమాన్ వద్ద గురువారం గణపతులను రజితపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ,తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,మహంకాళి రాజు ముదిరాజ్,మాశెట్టి రాగవేందర్ గుప్తా కాయ హనుమంత్ ,బోడిగా మల్లేష్ గౌడ్,తోకట రాజు,కావాలి రాము ముదిరాజ్,రంగుల్లా శేఖర్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో వాడవాడల మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

## కార్పొరేషన్ పరిధిలో మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన మున్సిపల్ అధికారులు

## మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ అధికారులకు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు







**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అనే నినాదంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్ని కాలనీలలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావు,ఎమ్మార్వో హసీనా,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,కాంగ్రెస్ నాయకులు అల్వాల దేవేందర్ గౌడ్,డి ఈ సాయినాథ్ గౌడ్,వార్డ్ ఆఫీసర్ రేఖ,వర్క్ ఇన్స్పెక్టర్ తిరుపతి,వార్డ్ ఆఫీసర్ జీవన్ రెడ్డి ఇతర మునిసిపల్ అధికారులతో కలిసి పాల్గొని ఆయా డివిజన్లలో ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని డివిజన్లో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్,ఇతర అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని, కార్పొరేషన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటూ పీర్జాదిగూడ ప్రజలందరికీ తుంగతుర్తి రవి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# పీర్జాదిగూడ ప్రజల కన్నీటి కష్టాలకు శాశ్వత విముక్తి



## శరవేగంగా కొనసాగుతున్న ఎస్ ఎన్ డి పి పనులు

## మున్సిపల్ కమిషనర్,ఎస్ఎన్ డిపి అధికారులు,కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్)** :వర్షాకాలం వచ్చిందంటే వరద నీటిలో ఇండ్లు మునిగిపోయి,ఇంట్లో వస్తువులు కొట్టుకుపోయి,పిల్లల సర్టిఫికెట్లు తడిచిపోయి బిక్కుబిక్కున ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల కన్నీటి కష్టాలు అతి త్వరలో శాశ్వతంగా తీరబోతున్నాయి.బోడుప్పల్,పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలోని వరద నీరు నేరుగా మూసీనదిలో కలిపేందుకు సుమారు 110 కోట్ల నిధులతో ప్రారంభమైన ఎస్ఎన్ డిపి పనులు శరవేగంగా చకచకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావు తో కలిసి పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి
ఎస్ ఎన్ డి పి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభమైన ఎస్ ఎన్ డిపి పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ముందుకు సాగలేదు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పీర్జాదిగూడ ప్రజల కన్నీటి కష్టాలను తొలగించేందుకు కాంగ్రెస్ పెద్దల చొరవతో ఎస్ ఎన్ డిపి పనులు పున:ప్రారంభమై యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. మరి కొద్ది రోజుల్లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల వరద కష్టాలకు విముక్తి లభించబోతుంది.ఎస్ ఎన్ డి పి పనులు శరవేగంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావు,ఎస్ ఎన్ డి పి అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంట్రాక్టర్లకు పీర్జాదిగూడ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.

# ఏకత్వా పాఠశాలలో గణనాధుని విగ్రహ ప్రతిష్టాపన



**నమస్తే హైదరాబాద్ :** వీరులపాడు, పొన్నవరం గ్రామం లోని ఏకత్వా పాఠశాలలో చిన్నారులు మంగళవారం మధ్యాహ్నం ఎంతో ఘనంగా వినాయక చవితిని కనులవిందుగా జరుపుకున్నారు. పాఠశాల ఫౌండర్స్, డైరెక్టర్స్ అమరనేని మనోజ్, సింధూర దంపతులు చిన్నారులతో కలసి ఘననాధుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం డైరెక్టర్ అమరనేని మనోజ్ మాట్లాడుతూ ఏ కార్యక్రమాన్ని ప్రారంభించినా లేదా పూజలు, నోములు, వ్రతాలు చేసినా ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు లేకుండా కొనసాగాలని తొలి పూజను గణనాధునికే చేస్తారు. పార్వతీ తనయుడు అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు జయమవుతాయని ప్రగాఢ నమ్మకం. భాద్రపద శుక్లపక్ష చవితి రోజునే వినాయకుడి జననం జరిగిందని, గణాధిపత్యం వచ్చిందనే పలు కథలు ప్రచారంలో ఉన్నాయని, అయితే విఘ్నాధిపతిగా గణనాథుడు పూజలు అందుకుంటున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్, కోఆర్డినేటర్ నాగ భవాని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఏపీపై అల్పపీడన తాండవం.



ఒడిశా తీరానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే 2 రోజుల్లో పశ్చిమవాయువ్య దిశగా కదిలి మరింత బలపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆగస్టు 27, బుధవారం ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 40-60కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న రెండు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. బుధవారం(27-08-25): అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గురువారం(28-08-25): కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం 6 గంటల నాటికి సాలవువానిపాలెంలో 60.2మిమీ, శ్రీకాకుళంలో 58మిమీ, విశాఖ జిల్లా నాతయ్యపాలెంలో 55.7మిమీ అనకాపల్లి జిల్లా గంధవరంలో 55.5మిమీ, లంకేలపాలెంలో 55.2మిమీ, విజయనగరం అర్బన్ 54.7మిమీ చొప్పున వర్షపాతం, 65 ప్రాంతాల్లో 40మిమీకు పైగా వర్షపాతం నమోదైందన్నారు. ఒడిశా తీరానికి ఆనుకుని బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది రాబోయే రెండు రోజుల్లో బలపడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఆగస్టు 27న ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, తీరం వెంబడి గంటకు 40%-%60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు.

# కలకొండ గ్రామానికె చింతపల్లి వెంకటయ్య గౌడే పెద్ద కొడుకు....

**నమస్తే హైదరాబాద్)** రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటయ్య గౌడ్ .రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ గ్రామం. అతనే వెంకటయ్య గౌడ్. గ్రామ అభివృద్ధి కోసం దాదాపు కోటి రూపాయలకు పైగా ఖర్చు పెట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఏకైక వ్యక్తి. పార్టీల నుండి గాని ప్రభుత్వం నుండి గాని నాయకుల నుండి గాని అధికారుల నుండి కానీ ఒక్క రూపాయి ఆశించకుండా స్వచ్ఛందంగా అభివృద్ధి పనులు చేసిన ఘనుడు. అతను ఒక రైతు నేను భూమిని నమ్ముకున్నాను భూమి పైనే బతుకుతున్నాను ఆ భూమి నాకు మంచిని నేర్పిస్తుంది. నా కష్టార్జితం తోనే నా గ్రామానికి నేను సేవ చేసుకుంటున్నాను.. సర్పంచ్ గా జడ్పిటిసి గా అవకాశం ఇస్తే నా గ్రామ అభివృద్ధికి నేను నా వంతుగా అభివృద్ధి చేయడంలో ముందుంటాను. దాదాపు ఇప్పటివరకు సీసీ కెమెరాలు . దేవాలయాలు. ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు. సీసీ కెమెరాలు లైటింగ్స్. ఊరిలో ఎవరైనా చనిపోతే తన వంతుగా 5000 ఆర్థిక సహాయం. గ్రామానికి ఇరువైపులా బర్డ్స్. వందలు వేలు కాదు ఏకంగా తన సొంత డబ్బు కోటి రూపాయలకు పైగా అభివృద్ధి పనుల కోసం కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మహా గొప్ప వ్యక్తి అతనే చింతపల్లి వెంకటయ్య గౌడ్. ఊరి గ్రామంలో అతని ఒక ప్రత్యేకత ఇది నియోజకవర్గానికి ఈ విషయం పాకింది.



అలాగే రాష్ట్రవ్యాప్తంగా చర్చగా మారనుంది అని గ్రామస్తులు అంటున్నారు. అందరి చూపు ఆయనవైపు ప్రస్తుత ముఖ్యమంత్రి కూడా ఇతని పై ఫోకస్ పెట్టాడు అనే విషయాలు తేట తెల్లగా అర్థం అవుతున్నాయి. వెంకటయ్య గౌడ్ చేసే పనులు అందర్నీ ఆకర్షించే విధంగా కలకొండ గ్రామంలో ఏ చిన్న కార్యక్రమం జరిగిన అతను ముందుండి తన వంతుగా సహాయం చేస్తూ అందర్నీ ఆకట్టుకుంటున్న వైనం దీనిపై ప్రస్తుత మంత్రి ఎమ్మెల్యే కూడా త్వరలోనే పార్టీ కి సంబంధించి త్వరలో రానున్న ఎన్నికల దృశ జెడ్పిటిసి మరియు సర్పంచ్ కు సంబంధించిన అభ్యర్థిగా చింతపల్లి వెంకటయ్య గౌడుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని మండల మొత్తం కోడైకొస్తుంది ఆ గ్రామానికి సంబంధించి ఆయనే ఒక పెద్ద కొడుకు అని అంటున్నారు ఆయనకు తప్ప వేరే వాళ్లకు ఇవ్వరు ఆ గ్రామవాసులు ఆయనకు బ్రహ్మరథం పట్టన్నారు అని గ్రామం చుట్టుపక్కల గ్రామాలు కూడా కోడై కోస్తున్నాయి. సమావేశాలు కూడా జరుగుతున్నాయని కలకొండ గ్రామస్తులు వెంకటయ్య గౌడ్ కే ఏది ఏమైనా నిజమైన వ్యక్తి ప్రజా సేవకుడు ప్రజా నాయకుడు ఆయనే వెంకటయ్య గౌడ్. గ్రామం చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధి చెందాలి అంటే ఇతనికి సర్పంచ్ జెడ్పిటిసి గా అవకాశం ఇవ్వాలని




గ్రామస్తులు గ్రామ చుట్టుపక్కల గ్రామస్తులు కోడై కోస్తున్నారు.. దీనివల్ల పార్టీకి మంచి పేరు వస్తుందని ప్రజలు అంటున్నారు.

# సినిమా



## బిగ్ బాస్ అగ్ని పరీక్షకు జడ్జీగా అతనెందుకు?

బిగ్ బాస్ సీజన్ 9లో సెలబ్రిటీలతో పాటు కామన్ ఆడియెన్స్ కూడా భాగం కానున్నారు. ఇందులో భాగంగానే బిగ్ బాస్ టీమ్ అగ్ని పరీక్ష అంటూ సరికొత్త కంటెస్టెను ప్రవేశ శెట్టింది. ఇందుకు వేలాది మంది అప్లై చేసుకుంటే బిగ్ బాస్ టీమ్ జల్లెడ పట్టి 45 మందిని సెలక్ట్ చేసింది. ఇప్పుడు వీరి మాట, ఆట తీరు బట్టి మొత్తం ఐదుగురిని తొమ్మిదో సీజన్‌కు కంటెస్టెంట్స్ గా పంపించాలి. ఇందులో ఎవర్ని సెలెక్ట్ చేయాలి? ఎవరిని బయటకు పంపించాలి? అన్న బాధ్యతలను బిగ్ బాస్ మాజీ విన్నర్లు అభిజిత్, బిందు మాధవి అలాగే మాజీ కంటెస్టెంట్ నవదీప్ చేతిలో పెట్టారు. ప్రస్తుతం ఈ అగ్ని పరీక్ష కాంటెస్ట్ హోరా హోరీగా జరుగుతోంది. అయితే ఈ విధానంపై బిగ్ బాస్ సెకెండ్ సీజన్ విన్నర్ కౌశల్ షాకింగ్ కామెంట్స్ చేశాడు.

' బిగ్‌బాస్-9 హౌస్‌లోకి కామన్ ఆడియన్స్‌ను పంపేందుకు తీసుకున్న నిర్ణయం చాలా బాగుంది. కానీ, జడ్జీలుగా వారిని తీసుకోవడంపై నాకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయి. అభిజిత్ బిగ్‌బాస్- 4 విజేత కాబట్టి అతను పర్వాలేదు. బిందు మాధవి ఓటీటీ విజేత కాబట్టి ఓకే. మరి నవదీప్ ఎందుకు? అతను సీజన్-1 సమయంలో మూడో స్థానంలో నిలిచాడు. ఇలా ఓడిపోయిన వ్యక్తిని కాకుండా మొదట సీజన్ లో విన్న ర్ గా నిలిచిన శివబాలాజీని జడ్జీగా తీసుకుని ఉండుంటే బాగుండేది. అలా చేయడం వల్ల బిగ్ బాస్ విన్నర్స్‌కు మంచి గుర్తింపు ఇచ్చినట్లు ఉండేది'బిగ్‌బాస్ సీజన్- 2 లో విజేతగా నిలిచిన తర్వాత కౌశల్ మళ్లెప్పుడు హౌస్ లోకి రాలేదు. చాలా మంది పాత కంటెస్టెంట్లు వైల్డ్ కార్డర్ కంటెస్టెంట్స్ గానో, గెస్టులు గానో బిగ్‌బాస్ స్టేజీపై సందడి చేశారు.. కానీ కౌశల్ మాత్రం వీటికి దూరంగానే ఉన్నాడు. దీనిపై అతను స్పందిస్తూ.. 'నేను గెలవడం బిగ్‌బాస్ టీమ్‌కు ఇష్టమే లేదు. కేవలం ప్రేక్షకుల అభిమానం వల్ల నాకు ట్రోఫీ ఇచ్చారు. అందుకే బిగ్‌బాస్ టీమ్ వారు నన్ను ఎప్పుడూ కూడా హౌస్‌లోకి రమ్మని పిలువలేదు. సాధారణంగా బిగ్ బాస్ విజేతను చేయి పట్టుకుని ప్రకటిస్తారు. కానీ, మొదటిసారి దానిని బ్రేక్ చేసి స్క్రీన్ మీద విన్నర్‌ను ప్రకటించారు. దీనిని బట్టే చెప్పవచ్చు.. బిగ్‌బాస్ టీమ్‌కు నా విజయం నచ్చలేదని' అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రస్తుత ఈ కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి.





## ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పండు ఇది.. ఒక్కటి తింటే చాలు

ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, ఆపిల్, అరటిపండ్లు, ద్రాక్ష తినడం మానేయండి. ఎందుకంటే మీరు ఈ పండ్లన్నింటినీ తినేటప్పుడు మీకు లభించే పోషకాలు ఈ ప్రత్యేక పండులో ఉన్నాయి. అది ఏ పండు%ో%? దాని గురించి మరింత సమాచారం ఇక్కడ చూడండి..

హనుమాన్ పండు ఎక్కడ దొరుకుతుంది? : హనుమాన్ పండు ఎక్కువగా మెక్సికో, దక్షిణ అమెరికా, ఉష్ణమండల ప్రాంతాలలో పండిస్తారు. ఇది భారతదేశంలో అంతగా కనిపించదు. కానీ, ఇటీవలి కాలంలో కొన్ని ప్రదేశాలలో పెరుగుతూ కనిపిస్తుంది. దీని శాస్త్రీయ నామం అన్నోనా మురికాటా.

రుచి ఎలా ఉంటుంది? : హనుమాన్ పండు రుచి ప్రత్యేకంగా ఉంటుంది. అదే సమయంలో తీపిగా, కొద్దిగా పుల్లగా ఉంటుంది. దీనిని తిన్న వారు ఇది పైనాపిల్, స్ట్రాబెర్రీ మిశ్రమంలా రుచిగా ఉంటుందని చెబుతున్నారు. అందువల్ల, ఇది తినడానికి చాలా రుచికరంగా ఉంటుంది. 100 గ్రాముల హనుమాన్ పండులో లభించే పోషకాలు చూస్తే.. 81 గ్రాములు నీరు, 276 %ఖజీ% శక్తి లభిస్తుంది. 3.3 గ్రాములు ఫైబర్ ఉంటుంది. 1 గ్రాము ప్రోటీన్ లభిస్తుంది. 278 %ఎస్త్ర% పొటాషియం ఉంటుంది. 14 %ఎస్త్ర% కాల్షియం దొరకుతుంది. 21 %ఎస్త్ర% మెగ్నీషియం, 0.6 %ఎస్త్ర% ఇనుము ఉంటుంది. ఫోలేట్, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. హనుమాన్ పండు శరీరానికి అవసరమైన శక్తి, ఆరోగ్యం, రక్త ప్రవాహం, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

ఆరోగ్య ప్రయోజనాలు యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి: హనుమాన్ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇవి వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి. శరీరాన్ని పునరుజ్జీవింపజేస్తాయి.

యాంటీ బాక్టీరియల్ లక్షణాలు: శరీరంలో బ్యాక్టీరియా వ్యాప్తిని తగ్గిస్తుంది. ఇది ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది.

వాపును తగ్గిస్తుంది: పరిశోధన ప్రకారం, హనుమాన్ పండు వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఆర్థరైటిస్, ఇతర వాపు సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది.

క్యాన్సర్ నిరోధక లక్షణాలు: కొన్ని అధ్యయనాలు హనుమాన్ పండు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉండవచ్చని సూచిస్తున్నాయి. అయితే దీనిని నిర్ధారించడానికి మరిన్ని పరిశోధనలు అవసరం.

ఇతర ప్రయోజనాలు: మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం, హనుమాన్ పండ్ల మొక్కలో దాదాపు 212 ఫైటోకెమికల్స్ కనుగొనబడ్డాయి. వీటిలో ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్లు, ముఖ్యమైన నూనెలు మొదలైనవి ఉన్నాయి. ఇవి శరీరంలోని వివిధ అవయవాల ఆరోగ్యానికి సహాయపడతాయి. మొత్తంమీద, హనుమాన్ పండు అరుదైన, అద్భుతమైన పోషక శక్తి కేంద్రం. ఇది శరీరానికి బలాన్ని ఇవ్వడమే కాకుండా, అనేక వ్యాధులను నివారించడానికి కూడా సహాయపడుతుంది. అయితే, దీనిని ఔషధంగా ఉపయోగించే ముందు వైద్యుడిని సంప్రదించడం అవసరం.



## రుచి మాత్రమే కాదు.

యాలకులు అంటే కేవలం రుచి, సువాసన కోసం మాత్రమే వాడే ఒక మసాలా దినుసు అని చాలా మంది అనుకుంటారు. కానీ యాలకులలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. వంటల్లోనే కాకుండా రోజూ యాలకులు తినడం వల్ల మన ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. యాలకుల వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి:

జీర్ణవ్యవస్థకు మేలుప్రతిరోజు యాలకులను నమలడం లేదా ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మన జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇది కడుపులో గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి యాలకులు ఒక అద్భుతమైన సహజ చికిత్స.

రక్తపోటు నియంత్రణ యాలకులలో సమృద్ధిగా ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. అంతేకాకుండా, యాలకులు మనస్సు, శరీరాన్ని ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడిని తగ్గిస్తాయి.ఒత్తిడి, ఆందోళనల నుండి ఉపశమనం

క్రమం తప్పకుండా యాలకులు తీసుకోవడం వల్ల ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. నీటిలో యాలకులను మరిగించి తాగడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. యాలకుల సువాసన కూడా మనసుకు ప్రశాంతతను ఇస్తుంది.

## ఆర్‌సీబీ ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 18 (%ఞూ% 2025) ఛాంపియన్స్ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) వచ్చే సీజన్‌కు ముందు తమ ఆటగాళ్లలో చాలా మందిని నిలుపుకోవడం ఖాయం. అయితే, %=జదీ% ఇద్దరు ఆటగాళ్లను నిలుపుకోలేకపోతుంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ప్రత్యామ్నాయంగా వచ్చే ఆటగాళ్లను తదుపరి సీజన్ కోసం నిలుపుకోవచ్చు. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన ఆటగాళ్లను జట్టులో నిలుపుకోలేరు.

ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను తీసుకువచ్చింది. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ ముప్పు కారణంగా ఐపీఎల్ 2025 కొన్ని వారాల పాటు వాయిదా పడింది. ఫలితంగా, జాకబ్ బెథెల్, లుంగి న్గిడి ఫైనల్ మ్యాచ్‌లకు అందుబాటులో లేరు. ఇంతలో, ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసింది.

ముజ్జరబాని: ఐపీఎల్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో ఆర్‌సీబీ తరపున ఆడిన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజ్జరబానీని కూడా జట్టు నుంచి తొలగించనున్నారు. ఎందుకంటే, ముజ్జరబానీని తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపిక చేశారు. అతన్ని నిలుపుకోలేరుటిమ్ సీఫెర్ట్: స్వదేశానికి తిరిగి వచ్చిన జాకబ్ బెథెల్ స్థానంలో న్యూజిలాండ్ వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్‌ను ఆర్‌సీబీ ఎంపిక చేసింది. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన సీఫెర్ట్‌ను జట్టులో నిలుపుకోలేరు. అందువల్ల, ఆర్‌సీబీ వచ్చే సీజన్‌కు బ్లెస్సింగ్ ముజారబాని, టిమ్ సీఫెర్ట్‌లను నిలుపుకోలేకపోతుంది.



## ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు భారత జట్టు ఫిక్స్.

సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ 2025లో టీం ఇండియా పాల్గొంటుంది. ఈ టోర్నమెంట్ తర్వాత, భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించాల్సి ఉంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి భారత జట్టులో భాగం కాని సీనియర్ ఆటగాళ్ళు ఈ పర్యటనలో తిరిగి రావొచ్చు. ఇటువంటి పరిస్థితిలో, అభిమానులు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జంటను మళ్ళీ మైదానంలో కలిసి ఆడటం చూడవచ్చు. ఈ సిరీస్‌కు ముందు టీమ్ ఇండియా జట్టు ఏ విధంగా ఉంటుందో చూద్దాం.

ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్-రోహిత్ రీఎంట్రీ..

అక్టోబర్‌లో టీం ఇండియా ఆస్ట్రేలియాకు వెళ్లాల్సి ఉంది. ఇంతలో, రెండు జట్ల మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతుంది. ఈ సిరీస్‌లో సీనియర్ బ్యాట్స్‌మెన్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తిరిగి రావచ్చు. ఫిబ్రవరిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ ఇద్దరు ఆటగాళ్లు చివరిసారిగా కనిపించారు.

టెస్ట్, టీ20 ఫార్మాట్ల నుంచి రిటైర్ అయిన తర్వాత, రోహిత్, విరాట్ మొత్తం దృష్టి వన్డే క్రికెట్ పైనే ఉంది. సెలెక్టర్లు ఆస్ట్రేలియాతో జరిగే 15 మంది సభ్యుల జట్టులో సీనియర్ బ్యాట్స్‌మెన్ ఇద్దరినీ చేర్చవచ్చు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా కనిపించవచ్చు.

ఈ సిరీస్‌లో రోహిత్ అద్భుతంగా రాణించడం ద్వారా తన విమర్శకులకు తగిన సమాధానం ఇవ్వాలనుకుంటున్నాడు. అతని రిటైర్మెంట్ ప్రకటన కోసం ఎదురు చూస్తున్న వారికి స్ట్రాంక్ కౌంటర్ ఇచ్చే ఛాన్స్ కూడా ఉంది. రోహిత్ శర్మ ఇప్పటికే తనలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉందని, మరికొన్ని సంవత్సరాలు దేశానికి తోడ్పడాలని కోరుకుంటున్నానని చెప్పిన విషయం తెలిసిందే.

బుమ్రా, హార్దిక్ తిరిగి రావచ్చు..

ఆస్ట్రేలియాకు వెళ్లి వారిని ఓడించగలిగేది టీం ఇండియా మాత్రమే. కంగారూ జట్టుకు భారత్ ఎప్పుడూ గట్టి పోటీ ఇచ్చింది. ఇటువంటి పరిస్థితిలో, సెలెక్టర్లు తమ స్టార్ ఆటగాళ్లను తిరిగి రావాలని పిలుపునివ్వవచ్చు. హార్దిక్ పాండ్యా ఫిబ్రవరి నుంచి ఏ మ్యాచ్ ఆడలేదు. అతను తన కుటుంబంతో సెలవులు గడుపుతున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు అతన్ని ఎంపిక చేయవచ్చు.

పాండ్యా తన బ్యాటింగ్, బౌలింగ్‌తో తన మ్యాజిక్ ని ఎప్పుడూ చూపిస్తూనే ఉంటుంటాడు. మరోవైపు, ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకరైన జస్ప్రీత్ బుమ్రా ఫాస్ట్ బౌలింగ్ యూనిట్‌ని నడిపించగలడు. అతని గణాంకాలు అద్భుతంగా ఉన్నాయి. బుమ్రా తన వన్డే కెరీర్ లో అత్యధిక వికెట్లు తీసిన జట్టు ఆస్ట్రేలియా. ఈ జట్టుతో జరిగిన 21 మ్యాచ్ లలో అతను 30 వికెట్లు పడగొట్టాడు.

అయ్యర్, సంజుకి నిరాశ..

స్టార్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌లో తిరిగి ఆడవచ్చు. నివేదిక ప్రకారం, అతని కోలుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. వన్డే సిరీస్‌లో అతను తిరిగి రావచ్చు. తిరిగి వచ్చిన తర్వాత, సంజు శాంసన్‌కు భారీ షాక్ తగలవచ్చు. పంత్ ఎంపిక తర్వాత, ఈ పర్యటనకు అతన్ని ఎంపిక చేయడం సాధ్యం కాదని అనిపిస్తుంది.

వన్డే సిరీస్‌లో విరాట్ కోహ్లీ టీమ్ ఇండియాలో భాగమైతే, మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ శ్రేయాస్ అయ్యర్‌ను తొలగించే అవకాశం ఉంది. ఎందుకంటే కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లు ఇప్పటికే మిడిల్ ఆర్డర్‌లో తమ స్థానాన్ని దక్కించుకున్నారు.

ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్ కు టీమిండియా ప్రాబబుల్ స్క్వాడ్: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..